
# ప్రజల మాట ప్రగతి బాట

## మెదక్ నియోజకవర్గం




రామాయంపేట: క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతున్న చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్


చిన్నశంకరంపేట: మడూర్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# మెదక్‌లో బీఆర్‌ఎస్‌కు లక్ష మెజార్టీ ఖాయం

● బీఆర్‌ఎస్ ప్రచారంలో 'ఇఫ్కో' డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ ధీమా

రామాయంపేట/మెదక్ మున్సిపాలిటీ/చిన్నశంకరంపేట/నిజాంపేట, నవంబర్ 25: మెదక్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి లక్ష మెజార్టీతో విజయం సాధిస్తారని 'ఇఫ్కో' డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, శనివారం పురపాలికలోని యువతతో కలిసి వార్డులతోపాటు వ్యాపార వాణిజ్య సంస్థలు, వివిధ కాలనీల్లో ప్రచారం చేపట్టి క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడారు. రామాయంపేట పట్టణంతో పాటు పలు కాలనీలలో ఉన్న వారంతా కేసీఆర్ బలపర్చిన మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డినే భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, పట్టణ అధ్యక్షుడు గజవాడ నాడగరాజు, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, బీఆర్‌ఎస్ నాయకులు పురపాలిక కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, దేమె యాదగిరి, చిలుక గంగాధర్, సుందర్‌సింగ్, బీఆర్‌ఎస్ నాయకులు చంద్రపు కొండల్‌రెడ్డి, ఎస్‌కే.హైమద్, బాలుగౌడ్, ఐలయ్య, అశోక్, మల్లేశం, యాద శ్రీనువాస్, నవాత్ మహేశ్, రామస్వామిగౌడ్, మర్కు దత్తు తదితరులు ఉన్నారు. గొల్పర్తి గ్రామంలోని కౌన్సిలర్ మల్యాల కవిత కిషన్ అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టి ఓటును అభ్యర్థించారు.

☛ 'మన ఇంటి పార్టీ బీఆర్‌ఎస్–మన ఇంటి మనిషి పద్మక్క'ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మహిళా నేత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అంకం చంద్రకళ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 22, 23వ వార్డుల్లో మహిళా కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.

☛ చిన్నశంకరంపేట మండలంలోని అంబాజీపేటలో మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతుగా శనివారం జడ్పీటీసీ మాధవి ఇంటింటికి బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తు కారు గుర్తు ఓటు వేసి పద్మాదేవేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

☛ అన్నివర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యమని వైస్‌ఎంపీపీ అందె ఇందిరా కొండల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కల్వకుంటలో బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఆమె ఇంటింటికీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో, ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి మెదక్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చింతల స్వామి, రాము, రమేశ్, నర్సింహులు, పద్మ, లావణ్య గ్రామస్తులు పాల్గొన్నారు.


నిజాంపేట: కల్వకుంటలో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న వైస్‌ఎంపీపీ అందె ఇందిరారెడ్డి


చిన్నశంకరంపేట: అంబాజీపేటలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ మాధవి


గొల్పర్తి గ్రామంలో గ్రామస్తుల ఊరేగింపు



మెదక్: 'వాక్ ఫర్ ఓట్'నినాదంతో విద్యార్థినుల ర్యాలీ

## ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 25: ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో జిల్లాలో వంద శాతం పోలింగ్ లక్ష్యంతో 'వాక్ ఫర్ ఓట్'ని నాదంతో శనివారం జిల్లా కేంద్రంలోని టీటీడబ్ల్యూఆర్‌డీసీ కళాశాల విద్యార్థినులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటే ప్రధాన ఆయుధమని ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ వాసంతిపిళ్లై సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.


చిన్నశంకరంపేట: మాట్లాడుతున్న ఏకే గంగాధర్‌రావు

## కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మొద్దు

చిన్నశంకరంపేట, నవంబర్25: కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు విని ప్రజలు మోసపోవద్దని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు సూచించారు. శనివారం చిన్నశంకరంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంగాధర్‌రావు మాట్లాడుతూ.. 24 గంటల కరెంటును అందిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేస్తారో, 3 గంటల కరెంటు ఇస్తామంటున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి పద్మాదేవేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రమేశ్, నాయకులు రాధాకిషన్‌రావు, రమేశ్‌రావు తదితరులున్నారు.



మెదక్: రక్తదానం చేస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

## రక్తదానం మహాదానం

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 25: రక్తదానం మహాదానమని ఆపదలో ఉన్న వారికి ప్రాణభిక్ష పెడుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ అధికారి డాక్టర్ సుధాకర్ అన్నారు. శనివారం ఎన్‌సీసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాలని సూచించారు. ఎన్‌సీసీ విద్యార్థుల నుంచి జిల్లా ప్రభుత్వ దవాఖాన సిబ్బంది 65 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గణపతి, దినాకర్, తిరుమల్‌రెడ్డి, శరత్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 108లో ప్రసవం.. తల్లీబిడ్డ సురక్షితం

రేగోడ్, నవంబర్ 25: 108 వాహనంలో ఓ మహిళ మగబిడ్డకు జన్మనిచ్చింది. రేగోడ్ గ్రామానికి చెందిన నీరుడి మమత ప్రసవ వేదనతో మండల కేంద్రంలోని దవాఖానకు శుక్రవారం సాయంత్రం వచ్చింది. వైద్యులు అత్యవసర చికిత్స కోసం మెదక్ జిల్లా దవాఖానకు రిఫర్ చేయడంతో మమతను 108 వాహనంలో తరలించారు. మార్గమధ్యంలో కొత్తపల్లి గ్రామం కొద్ది దూరంలో నొప్పులు రావడంతో ఈఎంటీ రజాక్ కాన్పుచేశారని 108 పైలెట్ మహేశ్వర్ తెలిపారు. ఆమె మగబిడ్డకు జన్మనిచ్చిందని, తల్లీబిడ్డ క్షేమంగానే ఉన్నారని వారిని మెదక్ జిల్లా దవాఖానకు తరలించామని తెలిపారు.

## కబ్జాల కోసమే మైనంపల్లి మెదక్ వచ్చాడు

● బీజేపీ అభ్యర్థి పంజా విజయ్‌కుమార్

మెదక్ అర్బన్, నవంబర్25: మైనంపల్లి భూ దందాలు, భూ కబ్జాల కోసం మెదక్ నియోజకవర్గాన్ని ఆప్షన్‌గా కొడుకును మెదక్ అభ్యర్థిగా నిలబెట్టారని మెదక్ బీజేపీ అభ్యర్థి పంజా విజయ్‌కుమార్ ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని మాయగార్డెన్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. మైనంపల్లి సేవ చేయాలంటే ఆయన సొంత గ్రామంలో 100 పడకల దవాఖాన ఏర్పాటు చేస్తానని శిలా ఫలకం ఏర్పాటు చేసి ఈ రోజు వరకు కూడా అది అలాగే ఉందని, సేవ చేయాలంటే హాస్పటల్స్ పెట్టి ప్రజలకు సేవ చేయాలన్నారు. మైనంపల్లికి మెదక్ రాజకీయ భిక్ష పెట్టిందని, అలాంటి మెదక్‌ను వదలి 10 ఏండ్లు అవుతుందని, మళ్లీ కొడుకు కోసం.. సేవ అనే పేరుతో మెదక్‌కు వచ్చాడని ఆరోపించారు. మైనంపల్లి గత పది ఏండ్లుగా మెదక్ ప్రజల మంచి చెడులు చూడలేదని, రామాయంపేట రెవెన్యూ డివిజన్ కోసం ప్రజలు ధర్నా చేస్తే కనీసం సంఘీభావం కూడా తెలపలేదని విమర్శించారు.


సమావేశంలో మాట్లాడుతున్న పంజా విజయ్‌కుమార్

## రామాయంపేటలో విద్యార్థుల మాక్‌పోలింగ్

రామాయంపేట, నవంబర్ 25: రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులతో శనివారం టీచర్లు మాక్ పోలింగ్ నిర్వహించారు. మాక్ పోలింగ్‌లో ఓట్లు ఎలా వేయాలి, పోలింగ్ ప్రక్రియ, కౌంటింగ్ విధానాలపై విద్యార్థులకు ఓటు హక్కుపై హెచ్ఎం రత్నశ్రీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమంత్, రాంచరణ్, పూజ, సిద్ధార్థ, నస్రీన్, శృతి, వేదశ్రీ, భరత్, పాగర్, వెంకట్‌రెడ్డి, శశాంక్ పాల్గొన్నారు.


రామాయంపేట ప్రభుత్వ పాఠశాల మాక్ పోలింగ్‌లో ఓటు వేస్తున్న విద్యార్థులు


చిన్నశంకరంపేట: బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన యువకులతో రాజు

## బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులు

చిన్నశంకరంపేట, నవంబర్25: చిన్నశంకరంపేట మండలం జంగరాయి బంటికుంట గిరిజన తండాకు చెందిన 10 మంది యువకులు శనివారం బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. యువకులకు రాజు గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ రమేశ్‌నాయక్, నాయకులు బాగారెడ్డి, లాలునాయక్, మోతీరామ్‌నాయక్ పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి.. వ్యక్తి మృతి

రామాయంపేట, నవంబర్ 25: బైక్ అదుపుతప్పి ఓ వ్యక్తి మృత్యువాత పడ్డ ఘటన రామాయంపేట పట్టణంలోని శుక్రవారం రాత్రి జరిగింది. రామాయంపేట పోలీసుల కథనం ప్రకారం.. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం అర్జునపట్లకు చెందిన వెంగళదాసు భాను(34) సొంత పనుల మీద సిద్దిపేట నుంచి ఉదయం మెదక్ వెళ్లాడు. రాత్రి తిరుగు ప్రయాణంలో స్వగ్రామం వెళ్తుండగా రామాయంపేటలో విద్యుత్ పోల్‌కు బైక్‌ను అజాగ్రత్తగా నడిపి ఢీ కొట్టాడు. తీవ్రగాయాలు కావడంతో వెంటనే 108 అంబులెన్సులో రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్సలు నిర్వహిస్తున్నారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి చనిపోయినట్లు ఎస్సై.రంజిత్ విలేకరులతో తెలిపారు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై.రంజిత్ తెలిపారు. మృతుడు మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పనిచేస్తున్నట్లు కుటుంబీకులు తెలిపారు.